# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 70 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 9-6-2025 | వెల : .రూ. 5.00






కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

## కొలువుదీరిన కొత్తమంత్రులు



- క్యాబినెట్‌లోకి వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్
- ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- రాంచంద్రునాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవిపై హామీ
- శాఖల కేటాయింపుపై సస్పెన్స్.. నేడు బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ క్యాబినెట్‌లోకి ఎట్టకేలకు మరో ముగ్గురు మంత్రులు కొత్తగా వచ్చి చేరారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ (ఎస్సీ మాల), ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్(ఎస్సీ మాదిగ), మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి (ముదిరాజ్) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12.19 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత వివేక్ వెంకటస్వామి ఇంగ్లిష్‌లో, అడ్లూరి -మిగతా 2 లో



## దేశంలో కరోనా పంజా..!

- 6వేల మార్క్‌ని దాటిన యాక్టివ్ కేసులు..!

న్యూఢిల్లీ

దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 6వేల మార్క్‌ని దాటింది. గత 24గంటల్లో ఆరుగురు కరోనాతో ప్రాణాలు కోల్పోయారు. కేరళలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 1950 కేసులున్నాయి. గత 24 గంటల్లో 144 కేసులు పెరిగాయి. ఆ తర్వాత గుజరాత్ రెండోస్థానంలో ఉన్నది. ఈ రాష్ట్రంలో 822 కేసులు ఉండగా.. ఢిల్లీలో 686, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఉత్తరప్రదేశ్‌లో 219, -మిగతా 2 లో

### దత్తాత్రేయ అందరివాడు..

## అజాత శత్రువు

ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఏపీ సీఎంలు

- ఆయన జీవిత చరిత్ర ఆవిష్కరణలో వక్తలు
- 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని
- ఆవిష్కరించిన మాజీ రాష్ట్రపతి కోవింద్
- ఐదు రాష్ట్రాల గవర్నర్లు, ఇద్దరు కేంద్ర మంత్రులు,
- పలువురు తెలంగాణ, ఏపీ మంత్రులు హాజరు

హైదరాబాద్-జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సిద్ధాంత పరంగా ఎన్ని అభిప్రాయభేదాలున్నా తన వ్యక్తిత్వం ద్వారా అన్ని పార్టీల నేతలను కలుపుకునిపోయే దత్తాత్రేయ అందరివాడనీ, ఆజాత శత్రువని వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. అన్ని పార్టీల నేతలను అలరు.. -మిగతా 2 లో





## మాగంటికి కన్నీటి వీడ్కోలు

- అధికారిక లాంఛనాలతో రాయదుర్గం మహాప్రస్థానంలో అంత్యక్రియలు
- పాడె మోసిన కేటీఆర్, హరీశ్‌రావు
- నివాళులు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్

జూబ్లీహిల్స్‌జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందారు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున చనిపోయారు. ఆయన మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, ఇతర ప్రముఖులు, వివిధ -మిగతా 2 లో

### నేడు కాళేశ్వరం కమిషన్

## ముందుకు హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)


కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోసం ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట నీటిపారుదలశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు (సోమవారం) హాజరుకానున్నారు. కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ హరీశ్‌రావును విచారించనున్నారు .ఇప్పటికే అన్నిదశల్లో విచారణ పూర్తిచేసిన కమిషన్.. ప్రస్తుతం రాజకీయ ప్రముఖులను విచారిస్తున్నది.



ఇప్పటికే ఆర్థికశాఖ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించగా నేడు హరీశ్‌రావును విచారించనుంది.

## మణిపూర్‌లో మళ్లీ అశాంతి

- స్వచ్ఛంద సంస్థ నేత అరెస్టుతో పెల్లుబికిన హింస
- ఐదు జిల్లాల్లో కర్ఫ్యూ,
- ఇంటర్నెట్ నిలిపివేత



ఇంఫాల్ జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మణిపూర్‌లో మళ్లీ అశాంతి చెలరేగింది. మైతీ - కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలతో ప్రమేయం ఉన్నదన్న ఆరోపణలపై మైతీ తెగకు చెందిన స్వచ్ఛంద సంస్థ అరంబై తెంగల్ (ఎటి) నేత కనన్ సింగ్‌ను పోలీసులు శనివారం ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆయనతోపాటు మరో నలుగురిని విచారణ కోసం పోలీసులు అదుపులోకి -మిగతా 2 లో



పెట్రోల్ బంకుల్లో కానరాని సౌకర్యాలు


### పెట్రోల్ బంకుల్లో

## సౌకర్యాలు ఏవీ..?

- నిబంధనలకు బంకు నిర్వాహకులు తిలోదకాలు
- అందుబాటులో లేని సౌచాలయాలు
- నిరుపయోగంగా గాలినింపే యంత్రాలు
- తాగునీటి ఏర్పాటు మృగ్యం
- కనిపించని ఫస్ట్‌ఎయిడ్, ఫిర్యాదు పెట్టెలు
- వినియోగదారులతో కొందరు సిబ్బంది దురుసు ప్రవర్తన
- పట్టించుకోని సంబంధిత అధికారులు

హైదరాబాద్,జూన్ 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు చట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కు తిలోదకాలు ఇస్తున్నారు. పెట్రోల్‌బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు.. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై -మిగతా 8 లో



# కొలువుదీరిన కొత్త మంత్రులు

(మొదటి పేజి తరువాయి)

లక్ష్మణ్, వాకిటి శ్రీహరి తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రేవంత్ టీమ్‌లో చేరిన ఈ ముగ్గురు మొదటిసారి ఎమ్మెల్యేలే కావడం గమనార్హం. అలాగే, డోర్నకల్ నియోజకవర్గం నుంచి మొదటిసారి గెలుపొందిన జాటోత్ రాంచంద్రునాయక్‌ను శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమించబోతున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. కొత్త మంత్రులతో పాటు త్వ రలో బాధ్యతలు చేపట్టబోయే డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆ నలుగురు గైర్హాజర్

మంత్రి పదవులు ఆశించి భంగపడిన నలుగురు ఎమ్మెల్యేలు పీ సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి గైర్హాజర్ అయినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈసారి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చోటు దకుతుందని ప్రచారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా సుదర్శన్‌రెడ్డి పేరు సిఫారసు చేయటంతో ఆయనకు బెర్తు ఖాయమని అనుకున్నారు. సీఎం కార్యాలయ వర్గాలు కూడా శనివారం ఆయనకు ఫోన్ చేసి అందుబాటులో ఉండాలని సూచించినట్టు తెలిసింది.

అర్ధరాత్రి వరకు ఆయన పేరు ఫైనల్ లిస్టులో ఉందనే ప్రచారం జరిగింది. కానీ, ఆదివారం ఆయన పేరు అనూహ్యంగా గల్లంతు కావడంలో మపస్తాపానికి గురైనట్టు తెలిసింది. దీంతో ఆయన ప్రమాణ స్వీకారానికి గైర్హాజరయ్యారని ఆయన అనుచరులు చెప్తున్నారు. ఇంటి ముంగిట వరకు వచ్చిన మంత్రి పదవి జానారెడ్డి మంత్రాంగంతోనే తనకు కాకుండా పోయిందనే ఆవేదనతో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి గైర్హాజరైనట్టు తెలిసింది. అలాగే, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి వర్గ ప్రమాణ స్వీకారానికి డుమ్మా కొట్టినట్టు తెలిసింది.

### శాఖలపై సస్పెన్స్

మంత్రులుగా ప్రమాణ స్వీకారం పూర్తి కావడంతో ప్రస్తుతం వారికి కేటాయించే శాఖలపై సస్పెన్స్ కొనసాగుతున్నది. శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాల ఆధారంగా సీఎస్ రామకృష్ణారావు గెజిట్‌తో పాటు ఉత్తర్వులు జారీ చేయనున్నారు. అయితే ఎవరికి ఏ శాఖను కట్టబెడతారనేది ఆసక్తిగా మారింది. పాత మంత్రులకు చెందిన శాఖల్లో మార్పులు చేర్పులు చేసి కొత్త వారికి ఇస్తారా? లేక ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలను కేటాయిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

### తొలి ప్రయత్నంలోనే వివేక్‌కు మంత్రిపదవి

వివేక్ వెంకటస్వామి ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన తండ్రి దివంగత వెంకటస్వామి సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌లో కొనసాగారు. ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్న వివేక్ కాంగ్రెస్ పార్టీతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2009లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా గెలిచారు.

### ఖర్గేతో వాకిటి శ్రీహరికి సాన్నిహిత్యం

బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి 2023 శాసనసభ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో శ్రీహరికి మంచి సాన్నిహిత్యం ఉన్నదని చెప్తారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా పనిచేశారు.

### ఐదుసార్లు ఓడినా అడ్లూరికి జాక్‌పాట్

ఎస్సీ-మాదిగ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత. ఎన్‌ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1996-2001 వరకు ఉమ్మడి ఏపీలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు.

# దత్తాత్రేయ అందరివాడు.. అజాత శత్రువు

(మొదటి పేజి తరువాయి)

బలరు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఒరవడి దత్తాత్రేయతో సాధ్యమైనందని చెప్పారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' జీవిత చరిత్రను ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. అనంతరం కోవింద్ మాట్లాడుతూ..ప్రజల కోసం దత్తాత్రేయ తన జీవితం సాగించాడని కొనియాడారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయనకు శత్రువుల్లేరనీ, అందరూ హితులేనని చెప్పారు. ఏపీ, తెలంగాణ తనకు రెండో ఇల్లు లాంటివని తెలిపారు. 1994 నుంచి దత్తాత్రేయతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కనీస వేతనం, కనీస పెన్షన్, ఈఎస్‌ఐ ఆస్పత్రుల బలోపేతం తదితర పథకాల రూపకల్పనలో దత్తాత్రేయ కృషి మరువలేదనీ, ఆయన కార్మికులకు ఎంతో మేలు చేశారని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలుండే దక్షిణ భారతం నుంచి సున్నా డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే హిమాచల్ ప్రదేశ్‌లో గవర్నర్‌గా పనిచేయడమంటేనే ప్రజాసేవ పట్ల ఆయనకున్న చిత్తశుద్దేంటో అర్థమవుతుందన్నారు.

### బూతులు మాట్లాడేవారికి బూతుల్లోనే బుద్ధి చెప్పండి : ఎం.వెంకయ్యనాయుడు

ఉన్న విషయాలు, నిజాలు చెప్పాలి కాబట్టి తాను జీవితచరిత్రను రాయదల్చుకోలేదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చలోక్తి విసిరారు. దత్తాత్రేయ ఎప్పుడూ గంజి మనిషేననీ, బెంజి మనిషిగా మారలేదని చెప్పారు. పదవుంటే హంగూఆర్భాటాలు చేయడాన్ని తప్పుబట్టారు. డైపర్లను మార్చినట్టు పదవుల కోసం పార్టీలు మారే ధోరణి శ్రేయస్కరం కాదన్నారు. రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని బూతుల్లోనే (పోలింగ్ కేంద్రాలు) ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అర్థవంతమైన రాజకీయ విమర్శలు ఒడాలనీ, అయితే, అవి సంస్కారహీనంగా లేకుండా చూసుకోవాలని నాయకుల్ని కోరారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని సూచించారు.

### జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ : చంద్రబాబు నాయుడు

జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం బండారు దత్తాత్రేయ అని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఈ రోజుకు ఇక్కడకు రాగానే పాతరోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రజా సమస్యలపై సీఎంలకు లేఖలు రాసిరాసీ లేఖల రాయుడికి అంబాసిడర్‌గా మారారని చలోక్తి విసిరారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధి కోసం సైబరాబాద్‌ను నిర్మించామనీ, ఇప్పుడివన్నీ చూస్తుంటే ఎంతో తృప్తి కలుగుతోందని చెప్పారు. తెలుగు జాతికి చరిత్రలో ప్రత్యేక స్థానముంద న్నారు. పీవీ నర్సింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశ దశదిశను మార్చారని కొనియాడారు.

### గల్లీ నుంచి గవర్నర్‌గా ఎదిగినా దత్తన్న ప్రజల మనిషే : ఎ. రేవంత్‌రెడ్డి

గౌలిగూడ గల్లీ నుంచి గవర్నర్‌గా ఎదిగినా దత్తన్న ఎప్పుడూ ప్రజల మనిషే అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో తనకు సత్సంబంధాలున్నాయని చెప్పారు. ఇటీవల ప్రధాని మోడీని కలిసినప్పుడు..'మీ స్కూళ్లో చదివా. కాలేజీ చంద్రబాబు దగ్గర చేశా, ఉద్యోగం రాహుల్‌గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా' అంటూ తన రాజకీయ ప్రస్తావనాన్ని గుర్తుచేసుకున్నారు. జాతీయ స్థాయిలో వాజ్‌పేయికున్న గౌరవం రాష్ట్ర రాజకీయాల్లో దత్తాత్రేయకు ఉందని కొనియాడారు. అలరు.. బలరు తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలి చిందని గుర్తుచేశారు. హైదరాబాద్ జంట నగరాల ప్రజల గుండెల్లో పీజేఆర్, దత్తన్న ఎప్పటికీ నిలిచి ఉంటారనీ, ఇప్పుడు అలాంటి నేతలు రావడంలేదని చెప్పారు. అభివృద్ధి విషయంలో తనతో కిషన్‌రెడ్డి కలిస్తే రాష్ట్రం మరింత ముందుకెళు _ందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాగంటికి కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజి తరువాయి)

పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాయదుర్గం మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఇటీవల డయాలసిస్ కూడా చేయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మాదాపూర్ కావూరిహిల్స్‌లోని తన నివాసంలో ఆయనకు గుండెపోటు రాగా, వెంటనే కుటుంబ సభ్యులు ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ఐసీయూలోనే 48 గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచినట్టు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నేతలు మాగంటి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయనకు మెరుగైన వైద్యం అందుతుందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని మీడియాకు వెల్లడించారు. కేటీఆర్ అర్థాంతరంగా అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి మాగంటిని పరామర్శించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మాగంటి గోపీనాథ్‌కు బ్రెయిన్ డెడ్ అయ్యి మృతిచెందినట్టు ఏఐజీ వైద్యులు ప్రకటించారు.

### మహాప్రస్థానంలో అంత్యక్రియలు

మాగంటి అంత్యక్రియలు రాయదుర్గంలోని సినీ ప్రముఖుల మహాప్రస్థానంలో నిర్వహించారు. ఇంటి నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ యాత్రలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరగ్గా.. ఆయన కుమారుడు మాగంటి మృతదేహానికి నిప్పుపెట్టారు.

### మాగంటి రాజకీయ ప్రస్థానం

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 1963లో హైదరాబాద్‌లోని నానాక్‌రాంగూడలో జన్మించారు. 1983లో ఎన్టీ రామారావు స్థాపించిన టీడీపీలో చేరారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ 2014లో టీడీపీ నుంచి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

అనంతరం అప్పటి టీఆర్ఎస్‌లో 2016లో చేరారు. 2018, 2023 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జూబ్లీహిల్స్ ప్రజల మన్ననలు పొందారు.

# మణిపూర్‌లో మళ్లీ అశాంతి

(మొదటి పేజి తరువాయి)

తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఎటి కార్యకర్తలు భద్రతా దళాలతో ఘర్షణకు దిగారు. విమానాశ్రయ రహదారిపై భద్రతా దళాలు ప్రయాణించే బస్సును తగలబెట్టారు. భద్రతా సిబ్బందిసహా పలువురు ఈ ఘర్షణల్లో గాయపడ్డారు. తమ నేతను విడిచిపెట్టకపోతే ఆత్మాహుతి చేసుకుంటామంటూ కొందరు యువకులు రాజధాని ఇంఫాల్‌లో పెట్రోల్ పోసుకుని ఆందోళన చేశారు. శనివారం రాత్రి రోడ్లపై టైర్లకు నిప్పు పెట్టి ట్రాఫిక్‌ను అడ్డుకున్నారు. కాల్పుల శబ్దాలు కూడా వినిపించాయని ఇంఫాల్ వాసులు తెలిపారు. 'మేము ఆయుధాలను విడిచి పెట్టాము. వరదల సమయంలో మీరు చేయాల్సిన పనుల్ని మేమే చేశాం. ఇప్పుడు మీరు మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పుడు మేము ఆత్మాహుతి చేసుకుంటాం' అంటూ కొందరు యువకులు కేకలు వేశారు. అరెస్టులను నిరసిస్తూ ఇంఫాల్ వ్యాలీలోని ఇంఫాల్ తూర్పు, పశ్చిమ, బిష్ణుపూర్, కాక్చింగ్, థౌబల్ జిల్లాల్లో పది రోజులపాటు షట్ డౌన్ విధిస్తామంటూ అరంబై తెంగల్ తెలిపింది. ఈ ఐదు జిల్లాల్లో ప్రభుత్వం కర్ఫ్యూ విధించడంతోపాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించింది. దీంతో ఆదివారం రహదారులు నిర్మానుష్యంగా కనిపించాయి. పోలీసులు అరెస్టు చేసిన కనన్‌సింగ్ మాజీ హెడ్ కానిస్టేబుల్. అరంబై తెంగల్ సభ్యుడైన కరన్‌సింగ్‌ను అరెస్టు చేసినట్లు సిబిఐ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. 2023లో వివిధ క్రిమినల్ కార్యకలాపాల్లో కనన్‌సింగ్ పాల్గొన్నాడని, అరెస్టు చేస్తున్న విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు తెలియజేశామని పేర్కొంది. సుప్రీంకోర్టు సూచనల మేరకు మణిపూర్‌లో హింసకు సంబంధించిన కేసులను పరిశీలిస్తున్నామని పేర్కొంది. ఇక్కడి కేసుల విచారణ గౌహతికి మారిందని, కనన్‌సింగ్‌ను ఇంఫాల్ నుంచి గౌహతి తరలించామని, విచారణ కొనసాగుతుందని తెలిపింది.


# దేశంలో కరోనా పంజా..!

(మొదటి పేజి తరువాయి)

తమిళనాడులో 194, రాజస్థాన్‌లో 132, హర్యానాలో 102 కరోనా కేసులు గుర్తించారు. 24 గంటల్లో కేరళలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఒకరు 51 సంవత్సరాల వయసు ఉండగా.. మరొకరికి 64, మూడో వ్యక్తికి 92 సంవత్సరాలు. ఈ ముగ్గురు ఇప్పటికే పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అలాగే, కర్నాటకలోనూ ఇద్దరు కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయారు.వీరికి సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని.. తమిళనాడులో 42 ఏళ్ల వ్యక్తి కరోనాతో ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం.. గత 48 గంటల్లో 769 కొత్త కేసులు నమోదవగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 6వేలు దాటాయి. ఓ వైపు కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సౌకర్యాల స్థాయి సంసిద్ధతను తనిఖీ చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నది. ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందుల లభ్యతను నిర్ధారించేందుకు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత్‌లో 6,133 యాక్టివ్ కోవిడ్ కేసులు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. చాలా కేసులు తేలికపాటివి లక్షనాలు ఉన్నాయని.. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటే సరిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 65 మరణాలు సంభవించాయి.

# పెండ్లికి వెళ్లిన బాలికలపై గ్యాంగ్ రేప్

## నిందితులను అరెస్ట్ చేసిన ఒడిశా పోలీసులు



గంజాం -జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీజేపీ పాలిత ఒడిశాలో పెండ్లి మండపం నుంచి ఇద్దరు బాలికలను నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బ్రహ్మపూర్ ఎస్పీ శ్రావణ్ వివేక్ తెలిపిన వివరాల ప్రకారం ఈ దారుణం ఈ నెల 3న జరిగింది. విశాఖపట్టణానికి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.బాధితుల్లో ఒకరి వయసు 14 ఏండ్లు, మరొకరి వయసు 15 ఏండ్లు. వారి కుటుంబ సభ్యులు ఈ నెల 4న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం నలుగురు నిందితులు బాలికలపై సామూహిక లైంగిక దాడి చేసి, తీవ్రంగా కొట్టి, వదిలిపెట్టారు. బాధితులను ఈ నెల 6న వైద్య పరీక్షల కోసం పంపించారు. బాధితులు, నిందితులు ఒకే గ్రామానికి చెందినవారు.

# శ్మశానాలుగా దవాఖానలు!

## ఇజ్రాయెల్ దాడుల్లో 31 మంది మృతి



గాజా -జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పవర్ జనరేటర్లకు ఇంధనాన్ని ఇవ్వకపోతే దవాఖానలు 48 గంటల్లో శ్మశాన వాటికలుగా మారుతాయని గాజా వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు గాజాపై ఇజ్రాయెల్ దళాల దాడుల్లో ఆదివారం 31 మంది మరణించారు, సుమారు 100 మంది గాయపడ్డారు.దక్షిణ గాజాలో ఆహార పంపిణీ కేంద్రం సమీపంలో ఈ దాడి జరిగినట్లు సమాచారం. గాజా హ్యూమనిటేరియన్ ఫౌండేషన్ ఆదివారం రెండు ఆహార పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరోవైపు ఖాన్ యూనిస్‌లోని కీలకమైన దవాఖాన కింద హమాస్ సొరంగాన్ని గుర్తించినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.

# రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి

మాస్కో -జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఈ దాడి కారణంగా రెండు కీలక విమానాశ్రయాలను మూసివేసినట్లు రష్యా అధికారులు తెలిపారు. భద్రత కోసం వ్నుకోవో మరియు డొమోడెడోవో విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను నిలిపివేసినట్లు రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున 4.00 గంటల సమయంలో మాస్కో వైపు దూసుకువస్తున్న తొమ్మిది ఉక్రేనియన్ డ్రోన్‌లను రష్యా వైమానిక రక్ష విభాగాలు ధ్వంసం చేయాని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడితో తులా ప్రాంతంలోని అజోట్ కెమికల్ ప్లాంట్‌లో స్వల్పకాలిక మంటలు చెలరేగాయని, ఇద్దరు సిబ్బంది గాయపడ్డారని అన్నారు. కలుగ ప్రాంతంలో ఏడు డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రాంతీయ గవర్నర్ తెలిపారు. ఈ రెండు ప్రాంతాలు మాస్కోకు దక్షిణంగా, రాజధానికి సరిహద్దుగా ఉన్నాయి.

## 2025 జూన్ 9, సోమవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
తయోదశి: జూన్ 8, ఉదయం 7:18 వరకు
చతుర్దశి: జూన్ 8, ఉదయం 7:18 నుండి జూన్ 9, ఉదయం 9:36 వరకు
పౌర్ణమి: జూన్ 9, ఉదయం 9:36 నుండి జూన్ 10, ఉదయం 11:35 వరకు
నక్షత్రం
విశాఖ: జూన్ 8, మధ్యాహ్నం 12:42 వరకు
అనురాధ: జూన్ 8, మధ్యాహ్నం 12:42 నుండి జూన్ 9, సాయంత్రం 3:31 వరకు
జ్యేష్ఠ: జూన్ 9, సాయంత్రం 3:31 నుండి జూన్ 10, సాయంత్రం 6:01 వరకు
సూర్యోదయం -సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:45
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: మధ్యాహ్నం 1:12
చంద్రాస్తమయం: రాత్రి 9:34 (సుమారు)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 AM- 4:56 AM
అమృతకాలం: ఉదయం 7:12 - 9:00 AM
అభిజిత్ ముహూర్తం: 11:49 AM - 12:41 PM
అశుభ సమయాలు
రాహుకాలం: 7:30 AM - 9:08 AM
యమగండం: 10:45 AM - 12:22 PM
గులిక కాలం: 2:00 PM - 3:37 PM
దుర్ముహూర్తం: 12:26 PM - 1:18 PM
వర్జ్యం: మధ్యాహ్నం 12:40 - 2:26 PM

# నిరుపేద దళిత కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు పెళ్ళికానుక అందచేసిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్

**యాచారం,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దలకు ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో తృప్తినిస్తుందని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మాల్ గ్రామంలో 5 ఐదుగురు దళిత యువతుల వివాహాల కు ఒక్కొక్కరికి పదివేల చొప్పున 50,000 అందజేశారు. గుడుగుంట్ల సునీత రమేష్ గార్ల కుమార్తె పూజ,మరియు గుడుగుంట్ల నిర్మల కుమార్ గార్ల కుమార్తె కవిత, మరియు గుడుగుంట్ల పద్మ రాములు గార్ల కుమార్తె అశ్విని, మరియు వస్కుల అండాలు రాములు గార్ల కుమార్తె శివలీల, ముదిగొండ మంజుల



రామచంద్రి గార్ల కుమార్తె అనూష వివాహాలకు పెళ్ళికానుకగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ 50,000/- ల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ,జహంగీర్ మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, చిన్నోళ్ల వెంకటయ్య,విహెచ్ పిసి అధ్యక్షులు డేరంగుల ఈశ్వర్,నాయకులు కప్పాటి యాదయ్య,గుడుగుంట్ల రాములు,గుడుగుంట్ల కృష్ణ,గుడుగుంట్ల కుమార్,చిన్నోళ్ల బుచ్చయ్య, కలకొండ పర్వతాలు,కంబాలపల్లి సాయిలు,జాపాల రాములు,ఎర్రం సోమయ్య,జాపాల కృష్ణయ్య,కొప్పుల వెంకటేష్,మిద్దె పెద్ద జంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న గిరిజన సంఘాలు

**-గిరిజన సమావేశానికి హాజరుకాకుండా దశరథ్ నాయక్ ముందస్తు అరెస్ట్**
**- రేవంత్ సర్కార్ మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసింది దశరథ్ నాయక్**




**కడ్తాల్,జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రేవంత్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తనను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆపి ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన నర్రగిరి

**-దళితులకు మంత్రి పదవి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**
**-శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి**



**శంషాబాద్,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నూతనంగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను ఆదివారం శుభాకాంక్షలతో కలిశారు శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి. ఇటీవల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించిన క్యాబినెట్ విస్తరణలో వివేక్‌కు మంత్రి పదవి లభించడం పట్ల దళిత సంఘాలు, కాంగ్రెస్ వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నర్ర గిరి మాట్లాడుతూ "అణగారిన వర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి లభించడం అభినందనీయం. ఇది సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పట్ల ఉన్న తపనకు నిదర్శనం. మంత్రిగా సామాజిక న్యాయం, సమానత్వానికి పెద్దపీట వేయాలని" విజ్ఞప్తి చేశారు. గడ్డం వివేక్ రాజకీయంగా క్రమంగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకోవడం దళితులందరికీ గర్వకారణమని గిరి పేర్కొన్నారు. అలాగే "ప్రజలు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు చెందిన వారు తమ సమస్యలపై వస్తే ఎలాంటి వేధింపులు లేకుండా సహాయం అందించాలని" మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ కూడా "అణగారిన వర్గాల అభ్యున్నతే తనకు ప్రధాన లక్ష్యం. అందుకు తగిన విధంగా అన్ని రంగాల్లో కృషి చేస్తా" అని భరోసా ఇచ్చారు.

## వీర సైనికుడిని ఘనంగా సన్మానించిన శ్రీరాములు అందెల

**సైనికుల త్యాగాలను గౌరవించడం మనందరి బాధ్యత – శ్రీరాములు అందెల**



**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి ఎన్ రెడ్డి కాలనీ వాస్తవ్యులు, వీర సైనికుడు వెంకట స్వామి ఇటీవల మన త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సమయంలో దేశ సరిహద్దుల్లో సేవలు అందించి తిరిగి ఇంటికి చేరుకున్న సందర్భంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు వెంకటస్వామి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత అవసరమైన సమయాల్లో సైనికుల యొక్క త్యాగం, ధైర్యం మరియు శౌర్యాన్ని గుర్తించడమే కాదు, వారు చేసిన సేవలను ప్రజలందరికీ గుర్తు చేస్తూ గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుడు శివారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, క్యారగారి అరవింద్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, కాలనీవాసులు చెట్టి చైతన్య, మూడవత్ వినయ్, ధారా సంతోష్, ఎం రామలింగం, శ్రీనివాస్, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సిద్ధాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజ్ భవన్ కు శివ కుమార్

**జాతీయ అవార్డు గ్రహీత శివ కుమార్ ను రాజ్ భవన్ కు ఆహ్వానించిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**కల్వకుర్తి, జూన్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత,స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డు ను అభినందిస్తూ శివ కుమార్ ను హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ కార్యాలయం కు ప్రత్యేకంగా ఆహ్వానించారు. శివ కుమార్ చేస్తున్న సేవ



కార్యక్రమాల గురించి రానున్న రోజుల్లో యువత సమాజాభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయాలని అనే విషయాల గురించి చర్చించడానికి గవర్నర్ కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది అని శివ కుమార్ తెలిపారు.

## గోరటి జంగయ్యకు బీజేపీ నేత తల్లోజు ఆచారి ఘన నివాళి...



**ఆమనగల్లు, జూన్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గోరటి యాదయ్య తండ్రి, మాజీ వార్డు సభ్యులు గోరటి జంగయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**-మీ పిల్లలను మా బడిలో చేర్పించి, గుణాత్మకమైన విద్యను అందించేందుకు సహకరించండి!**
**-టీఎన్ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ దండుమైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. గోవర్ధన్**






**దండుమైలారం, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని, టీఎన్ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ దండుమైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. గోవర్ధన్ పేర్కొన్నాడు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ప్రతి వీధిని, ప్రతి ఇంటిని సందర్శించి, ప్రభుత్వ పాఠశాలలో చేరడం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు సమగ్రాభివృద్ధి అవకాశాలు కల్పించగలమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పుస్తకాలు, ఏకరూప దుస్తులతో పాటు మధ్యాహ్న భోజన సదుపాయం అందుబాటులో ఉంది. విశాలమైన తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఆటలు, పాటలతో విద్యాబోధన మరింత ఆహ్లాదకరంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శోభ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మంత్రిగా అడ్లూరు లక్ష్మణ్ ప్రమాణస్వీకారం సందర్భంగా హైదరాబాదులో మిఠాయిలు పంచిన పెగడపల్లి నాయకులు




**పెగడపల్లి, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెగడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి,నాయకులు కడారి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ కం ట్రేడర్ చెట్ల కిషన్,యూత్ కాంగ్రెస్ నాయకులు జితేందర్ గౌడ్,రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ' ఎన్నిక







-కాలనీ ఎన్నికల్లో 21 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన గంగిడి రాంరెడ్డి
-స్నేహపురి కాలనీ అభివృద్ధికి శక్తి,వంచన లేకుండా నిరంతరం కృషి
-సహకరించిన ఎమ్మెల్యే, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు
-స్నేహపురి కాలనీ అభివృద్ధికి ,సంక్షేమానికి నిరంతరం పాటుపడతా..
-స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి
-కాలనీ వాసుల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

**ఇబ్రహీంపట్నం, జూన్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ లోని స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై గెలుపొందాడు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లు ఉండగా అందులో గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గంగిడి రాంరెడ్డి విజయం సాధించడం పట్ల కాలనీ వాసులు ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహాదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెళ్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి, కార్యానిర్వాహక సభ్యులుగా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, పి.సురేంద్ర, ఎం.రామకృష్ణా రెడ్డి, యు.శ్రీనివాస్, బి.మురళీ మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ భాషా, పి.కల్పన శ్రీనివాస్ రెడ్డి, డి.అన్నపూర్ణ అంబయ్య, కె.సుచరిత గోవర్ధన్ రెడ్డి, తదితరులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. త్వరలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో ఓపెన్ జిమ్ము, చిల్డ్రన్ పార్క్, ఐ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కాలనీ వాసులంతా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు రాబట్టి, కాలనీని మరింతగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కాలనీనీ మరింతగా విస్తరించేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులను కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులు పల్లెలపై ఉండాలి: కేఎల్ఆర్

లేమూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికీ ఘన స్వాగతం



**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంపై చల్లని చూపు ఉండాలి.ఆరోగ్య తెలంగాణ, అవినీతి అంతం, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు వచ్చేలా చల్లని దీవెనలు మహేశ్వరం నియోజకవర్గంపై ఉండాలని శ్రీపోచమ్మ తల్లిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వేడుకున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గ్రామస్తులంతా కలిసి గుడి నిర్మాణంతోపాటు అమ్మవారి విగ్రహం ప్రతిష్టించటం సంతోషమన్నారు. ప్రతీ బిడ్డపై శక్తిరూపిణి ఆశీస్సులు ఉండి యువతకు ఉద్యోగ, ఉపాధి దొరికేలా చూడాలని కిచ్చెన్న వేడుకున్నారు. కల్యాణం, బోనాలను గ్రామస్తులంతా కలిసి ఓ పండుగలా జరుపుకోవటం పల్లె ఐక్యతకు నిదర్శనమన్నారు లక్ష్మారెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై పోచమ్మ తల్లి దయ ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క మహోత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మల్లన్న స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు మన సమాజానికి పునాది లాంటివి అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరియు మన ప్రాంత ప్రజలందరిపై మల్లికార్జున స్వామి వారి



ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమొని నరేష్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, ఎలగపల్లి యాదగిరి యాదవ్, బండారి గోపాల్ యాదవ్, యాతం మహేందర్ యాదవ్, కదారి మహేందర్ యాదవ్, చిలుకూరు చంద్రయ్య యాదవ్, శంకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, పెరమొని నరేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, శ్రీశైలం యాదవ్, గురూజని గణేష్ గౌడ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సాయిరాం, సందీప్, యాదగిరి, శ్రీహరి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో ధర్నాకు పిలుపు

-బక్రీద్ సందర్భంగా గోమాతను వదించినందుకు నిరసనగా మహాధర్నా



**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహాధర్నా లో పాల్గొనుటకు బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో... మాజీ ఎంపీపీ కొండే వెంకటేష్.. పిలుపునిచ్చిన సందర్భంగా.. హిందువులు ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 9 గంటల వరకు రావాలని తెలియజేశారు బిజెపి నాయకులు కార్యకర్తలు హిందూ సోదరులు హిందూ భక్తులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది.

## గోమాతలను కోసినందుకు మండిపడ్డ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్

-పెద్దపులి నాగారం గ్రామంలో ఘటన
- గోమాత అంటే ఒక తల్లిగా హిందువులు భావిస్తున్న తరుణంలో ముస్లింలు కోసి వేసి స్టేటస్లు పెట్టుకోవడం చాలా బాధాకరం

**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా.. మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ మాట్లాడుతూ.. హిందూ సోదరులు గోమాతలను పూజిస్తుంటే... మరోవైపు ముస్లింలు గోమాతలను కోసివేసి ఫినిష్ అని ప్రతి ముస్లిమ్స్ స్టేటస్ పెట్టుకోవడం జరిగింది దీనిపై చాలా వీడియోస్ మా దగ్గర ఉన్నాయి అలాగే..



మహేశ్వరం సిఐ కి మరియు ఉన్నత అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే.. రేపు అనగా సోమవారం లేదా మంగళవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో.. బందును నిర్వహించడం జరుగుతుంది వీరిని కఠినంగా శిక్షించవలసిందిగా అధికారులను కోరుకుంటున్నాం లేనియెడల హిందూ సోదరులందరూ కూడా ఏకమై పెద్ద ఎత్తున పెద్దపులి నాగారం గ్రామంలోనే కాకుండా మండలంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క బందుకు పిలుపును తెలియజేస్తాం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అని మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ తెలియజేశారు.

# వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రిపదవి లభించిన సందర్భంగా శుభాకాంక్షలు

-శంషాబాద్ ముదిరాజ్ సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు

-శంషాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్





**శంషాబాద్, జూన్ 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన గౌరవనీయులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరపున సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బీసీ వర్గాలకు, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఎంతో గర్వకారణమైన ఘట్టం ఇది. వాకిటి శ్రీహరి,చిన్నతనం నుండే ప్రజల మధ్య జీవిస్తూ, సామాజిక సేవతో ఎదిగిన నేత. సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలో ముదిరాజ్ వర్గానికి గొప్ప గుర్తింపు లభించినట్టే" అని చెప్పారు.శ్రీహరి ముదిరాజ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు న్యాయం జరిగే దిశగా చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా పేదల అభ్యున్నతికి, విద్యా, ఉపాధి రంగాలలో అనేక శ్రేయస్కరమైన కార్యక్రమాలు చేపడతారని మనోజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంకా మాట్లాడుతూ "ముదిరాజ్ వర్గ ప్రజల తరపున, శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం తరపున మేము ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఆయన నాయకత్వంలో మా వర్గానికి వెలుగు తెచ్చే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలవ్వాలని ఆకాంక్షిస్తున్నాము," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు, స్థానిక ముదిరాజ్ పెద్దలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వాకిటి శ్రీహరి ముదిరాజ్ నాయకత్వం వల్ల బీసీల స్వాభిమానాన్ని మరింత బలపరచే అవకాశం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.

# ఆదిత్య -అన్వేష్ జోడీకి ఘన విజయం

- ఎలైట్ అండర్ -11 బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో స్థానం
- సత్తా చాటిన ఆమనగల్లు విద్యార్థులు




**ఆమనగల్, జూన్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా నాగోల్‌లో మూడు రోజుల పాటు ఘనంగా సాగిన ఎలైట్ అండర్-11 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆమనగల్‌కు చెందిన బాలక్రీడాకారులు ఆదిత్య, అన్వేష్‌లు అద్వితీయ విజయంతో మెరిశారు. ఈ జంట డబుల్స్ విభాగంలో చెలరేగి ఆడి రెండో బహుమతిని సొంతం చేసుకున్నారు. ప్రతిస్పర్ధా మ్యాచ్‌ల్లో ధైర్యంగా ఎదురొడ్డి అసాధారణ ప్రతిభను ప్రదర్శించి అభిమానులను అబ్బురపరిచారు. ఆమనగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున పోటీలో పాల్గొన్న వీరిని కోచ్ రవి శిక్షణ ఇచ్చారు. చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయికి తలపడగల సామర్థ్యం కలిగిన ఆటతీరు వీరిది. శ్రద్ధ, పట్టుదలతో పాటు మైదానంలో చూపిన ఊహించని స్పందన వీరిని విజేతలుగా నిలిపింది. టోర్నమెంట్ ప్రారంభమైన దగ్గర నుంచే అన్వేష్-ఆదిత్యల జోడీ ప్రత్యర్థులకు కళ్లెం వేసే ఆటతీరు కనబరిచింది. ప్రతి మ్యాచ్‌లోనూ మెరుగైన సమన్వయం, ఆత్మవిశ్వాసంతో దూసుకెళ్లారు. ఫైనల్ మ్యాచ్‌లోనూ గట్టిగా పోరాడి రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. ఆటలో సాధించిన ఈ ఘనత ఆమనగల్ మండలానికే గర్వకారణమని ఏబీఏ అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ తెలిపారు. గత పదిహేనేళ్లుగా ఈ మండలంలో బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించేందుకు ఏబీఏ నిశ్చలంగా కృషి చేస్తోందని, ఇప్పటివరకు ఎన్నో జిల్లా స్థాయి బహుమతులు తమ క్రీడాకారులు గెలిచారని పేర్కొన్నారు. అయితే సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మరో మెట్టు ఎదగలేని పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇండోర్ కోర్ట్ లేకపోవడంతో వాతావరణం అనుకూలించని సమయంలో ఆటగాళ్లు సాధన కొనసాగించలేకపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధిత ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకోసారి ఆడితే చాలు పూర్తి స్థాయిలో పోటీగల ఆటగాళ్లుగా వెలుగులోకి రాగల వీరు, మరిన్ని మెడల్స్‌కు దూరం కాదని ఆశాభావం వ్యక్తమవుతోంది. చిన్న వయస్సులో పెద్దగెలుపు సాధించిన ఆదిత్య అన్వేష్‌లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవాలు



**షాద్ నగర్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో శివ మారుతి దేవాలయంలో నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో కూచిపూడి , భరతనాట్యం వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.. ఈ శిబిరం గత 41 రోజులుగా వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ముగింపు సందర్భంగా నాట్య గురువు సరోజా చంద్రలేఖ మరియు స్థానిక కూచిపూడి గురువైన రాగ్ని శర్మ ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్యన శిక్షణ పొందిన చిన్నారుల చేత నృత్యా రూపాలను చూపర్లను మంత్రముగ్ధుల ను చేసింది. మొత్తం 60 కళా రూపాలను ప్రదర్శించారు. వేసవి శిక్షణా లో పాల్గొన్న వారికి మెమెంటో, పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రముఖ పౌల్ట్రీ వ్యాపార వేత్త పాతూరి వెంకటరావు , విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు రమేష్, టీవీ రంగయ్య, రంగనాథం, చెంది మహేందర్ రెడ్డి, ఠాగూర్ స్కూల్ వ్యవస్థాపకులు ఎన్ కె రాజేంద్రప్రసాద్, రిటైర్ డిప్యూటీ ఎమ్మార్వో రామారావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, శివ మాస్టర్, వ్యాఖ్యాతగా హరీష్ శర్మ పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంప్రదాయ కళలు అయిన కూచిపూడి, భరతనాట్యం లాంటి వాటిని కాపాడే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ నిర్వాహులను ప్రత్యేకంగా అభినందించారు. శివ మారుతి దేవాలయంలో పురోహితులుగా ఉన్న రవి శర్మ తన కుమార్తె రాగిని శర్మ కు ఈ నాట్యాన్ని నేర్పి ఎన్ని అవార్డులు అందుకున్న రాగిని ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించటం సంతోష దాయకం అన్నారు.. ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని రాగిణికి వెన్నుదన్నుగా ఉండి ఆర్థికంగా కోడా భరించిన రవిశర్మాకు అభినందనలు తెలిపారు. అనంతరం రవిశర్మ దంపతులు అతిథులను సన్మానించారు. రాగిని శర్మను అతిథులు గణాంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమం ముగిసిన తరువాత అందరికీ రవి శర్మ దంపతులు ఆల్పా హారాణి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారం వారం కూచిపూడి భరతనాట్యం క్లాసులు ఉంటాయని రాగిణి శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కలలను ప్రోత్సహించే ఉద్దేశం చేతనే ఇలాంటి కార్యక్రమాలను మునుముందు మరిన్ని ఏర్పాటు చేస్తామని రాగ్ని శర్మ పేర్కొన్నారు..

# క్రిమిసంహారక మందులతో చేపలు పడుతున్న వైనం

**టేక్మాల్ ప్రతినిధి జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో చేపల వేట చేస్తున్న వైనం వెలుగు చూసింది. గ్రామంలోని కొత్త కుంట చెరువులో ఉన్న చేపలను మృగశిర కార్తి సందర్భంగా చేపల వేట చేసి మార్కెట్లో విక్రయించాలన్న తాపత్రయంతో ఓ ప్రబుద్ధుడు క్రిమిసంహారక మందులను చెరువులో చల్లి అవి మృతి చెందాక తీసుకెళ్లి మార్కెట్లో విక్రయిస్తా మని చల్లినట్టు తెలిసింది. చేపల వ్యాపారం బాగానే ఉన్నా మరి ఆ చేపలు తిన్న మనుషుల గతి ఏంటో నన్న ఆలోచన సైతం లేక పోవడం గమనార్హం. గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చేపల చెరువును అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అప్పగించినట్లు తెలిసింది.



# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రజల కథే నా ఆత్మకథ

- బండారు దత్తాత్రేయ పుస్తక ఆవిష్కరణ




**షాద్ నగర్, జూన్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్ శిల్పారామంలో "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ఈ గ్రంథం ప్రజాసేవకు అంకితమై రాజకీయ జీవితం గురించి వివరిస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రాజకీయ నేతలు హాజరై బండారు దత్తాత్రేయకు అభినందనలు తెలిపారు.

# క్రిస్టియన్ కాలనీ లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 16 వార్డు లోచెంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నెలకొన్న సమస్యలను కాలనీ పెద్దల లను ఇంటికి ఇంటి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, సమస్యలు ను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ నాయకులు అగ్గనూర్ బస్వం, శ్రీకాంత్ రెడ్డి, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్,రవితేజ, మాధువలు, వన్నాడా వెంకటేష్ గౌడ్,మురళీమోహన్(అప్పి),ముబారక్ అలీ ఖాన్,మంగ మధు,మనీష్, దిలీప్, అర్జున్ లక్సన్,శ్రీను,మహబూబ్, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి

### రఘునాయక్ ముందస్తు అరెస్ట్



**వెల్దండ, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు చలో గాంధీభవన్ కార్యక్రమానికి సిద్ధమైన రఘునాయక్ ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కు మంజూరు పత్రాలను అందజేయనున్న ఎమ్మెల్యే వంశీ కృష్ణ



**వంగూర్,జూన్ 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు సోమవారము ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను వై వి ఫంక్షన్ హాల్ లో అచ్చంపేట ఎమ్మెల్యే l చిక్కుడు వంశీకృష్ణ అందజేయనున్నారు. అదేవిధంగా మండల నాయకులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య కార్యకర్తలు అన్ని గ్రామాల లబ్ధిదారులు అభిమానులు పాల్గొనాలని వంగూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాదమోని రమేష్ గౌడ్ తెలిపారు.

## సంగాయిపల్లి లో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



**తలకొండపల్లి,జూన్ 8( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం,తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లిసంగాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి, ద్యాప అనం త్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగిస్తూ యువత స్వామి వివేకానంద భారతదేశంలోని యువతకు రోల్ మోడల్, భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తించుకునే స్థాయిలో మాట్లాడి మెప్పించారు , యువత వివేకానంద చూపించిన మార్గంలో నడవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## కపిల్ విద్యా వారధి అర్హత పరీక్షకు హాజరైన 226 మంది విద్యార్థులు

### అర్హత సాధించిన విద్యార్థులకు తగిన చేయూతనిస్తాం.. సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ...



**కరీంనగర్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పదవ తరగతి లో 470 సాధించిన విద్యార్థులు , నిరుపేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల నిమిత్తం సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్, కపిల్ విద్య వారధి ద్వారా ఆర్థిక చేయూత నివ్వాలనే సంకల్పంతో అర్హత కలిగిన విద్యార్థుల కోసం ఆదివారం రోజున కరీంనగర్లో నిర్వహించిన అర్హత పరీక్ష కు 226 మంది విద్యార్థిని , విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యంగా అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## గోమాతలను కోసినందుకు మండిపడ్డ మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్







-పెద్దపులి నాగారం గ్రామంలో ఘటన
-గోమాత అంటే ఒక తల్లిగా హిందువులు భావిస్తున్న తరుణంలో ముస్లింలు కోసి వేసి స్టేటస్లు పెట్టుకోవడం చాలా బాధాకరం

**మహేశ్వరం,జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా.. మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ మాట్లాడుతూ.. హిందూ సోదరులు గోమాతలను పూజిస్తుంటే... మరోవైపు ముస్లింలు గోమాతలను కోసివేసి ఫినిష్ అని ప్రతి ముస్లిమ్స్ స్టేటస్ పెట్టుకోవడం జరిగింది దీనిపై చాలా వీడియోస్ మా దగ్గర ఉన్నాయి అలాగే.. మహేశ్వరం సిఐ కి మరియు ఉన్నత అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే.. రేపు అనగా సోమవారం లేదా మంగళవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో.. బందును నిర్వహించడం జరుగుతుంది వీరిని కఠినంగా శిక్షించవలసిందిగా అధికారులను కోరుకుంటున్నాం లేనియెడల హిందూ సోదరులందరూ కూడా ఏకమై పెద్ద ఎత్తున పెద్దపులి నాగారం గ్రామంలోనే కాకుండా మండలంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క బందుకు పిలుపును తెలియజేస్తాం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అని మాజీ ఎంపీపీ గుండె వెంకటేష్ తెలియజేశారు.

## తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములుకు తెలంగాణ ఐకాన్ అవార్డు ప్రధానం

-డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి చేతుల మీదగా అవార్డు బహూకరణ...
-కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పు సత్యనారాయణ మరియు తహసిల్దార్ లు తదితరులు...







**హైదరాబాద్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్.రాములు కు రెవెన్యూ విభాగంలో అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను లితెలంగాణ ఐకాన్ అవార్డులిను సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఈ అవార్డును అందజేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు మరియు డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర అయిన వి.లచ్చిరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఉప్పు సత్యనారాయణ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు అల్వాల్ తహసిల్దార్ ఎస్.రాములు కు తెలంగాణ ఐకాన్ అవార్డును హైదరాబాదులోని తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ కార్యాలయంలో అందజేశారు. ఇదిలా ఉండగా ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ గత ప్రభుత్వ రంగంలో సేవలందించిన ప్రముఖులకు తెలంగాణ ఐకాన్ అవార్డులను అందజేస్తున్నట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారులు ఉప్పు సత్యనారాయణ ప్రెసిడెంట్ మీనగ గోపి, సీఈఓ పరమేశ్వరి ప్రతినిధికి ఈ సందర్భంగా తెలియజేశారు. రెవెన్యూ విభాగంలో అల్వాల్ తహసిల్దారుగా పనిచేస్తున్న తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు చేస్తున్న సేవలకు గాను తెలంగాణ ఐకాన్ అవార్డు ప్రకటించి అందజేసినట్లు తెలియజేశారు. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ ప్రెసిడెంట్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో ఉద్యోగుల సంక్షేమం టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు భవిష్యత్తులో రెవెన్యూ విభాగం లో చేసిన సేవలు మరవలేనివని ప్రతినిధికి తెలిపారు. తెలంగాణ జేఏసీ అధ్యక్షులు లచ్చిరెడ్డికి, టిజిటిఏ, టిజిఆర్ ఎస్ ఏ కార్యవర్గానికి సభ్యులకు ఉప్పు సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ మరియు టిజిఆర్ఎస్ నేతలు పూల్ సింగ్, సునీత సుజాత, రాజు మరియు జిపిఓ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ

### దరఖాస్తులకు ఆహ్వానం

**కరీంనగర్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు శాఖ మరియు తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ సహకారంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శారీరక దివ్యాంగులు, అంధులు, బధిరులు, మానసిక దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీకి సిద్ధమైంది. రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్స్, బ్యాటరీ వీల్‌చైర్స్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్స్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్, హైబ్రిడ్ వీల్‌చైర్ అటాచ్మెంట్, లాప్‌టాప్‌లు, టాబ్స్, 4G స్మార్ట్‌ఫోన్లు, ట్రైసైకిల్స్, క్యాలిపేర్లు, ఆర్టిఫిషల్ లింబ్స్, క్రచెస్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ కేన్స్, బ్రెయిలీ బుక్స్, బ్రెయిలీ కిట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ మరియు ఎం.ఆర్.సి. చప్పల్స్ వంటి ఉపకరణాలు అందించనున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే కరీంనగర్ జిల్లాలోని దివ్యాంగులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల ప్రక్రియ 07.06.2025 నుండి 18.06.2025 వరకులి కొనసాగుతుంది. అవసరమైన ధ్రువపత్రాలతో ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించిన అభ్యర్థులను జిల్లా ఎంపిక కమిటీ పరిశీలించి, నిబంధనల మేరకు అర్హులను ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ శాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా 9494317315 నంబర్‌లో ఫోన్ చేసి సమాచారం పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో వేలాది మంది దివ్యాంగులు ప్రగతి పథంలో ముందుకు సాగనున్నారని అధికారులు తెలిపారు.

## తెలంగాణ మంత్రివర్గంలో అడ్లూరు.. ధర్మపురి ప్రజల సంబరాలు




**ధర్మపురి, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పాలు, పుష్పాలు సమర్పించారు. అనంతరం మండల నాయకులు స్థానిక నంది విగ్రహం వద్ద టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 లో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొన్నారు. అనతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆపాత మధుర లను గుర్తుచేసుకొన్నారు. తమ అనుభవాలను ఒకరికీ ఒకరు పంచుకున్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి.గోపినాథ్ కి బి.ఆర్.ఎస్ నివాళులు



**వనపర్తి,జూన్ 8( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మరణించడం పట్ల బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో గోపినాథ్ చిత్రపటానికి పూలమాలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ గోపినాథ్ స్వయంకృషితోఅంచలంచెలుగా రాజకీయంలో ఎదిగారని టి.డి.పి ఎం.ఎల్.ఎగా తన ప్రస్థానం ప్రారంభించి కె.సి.ఆర్ నాయకత్వములో రెండు సార్లు ఎం.ఎల్.ఎగా గెలుపొంది తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని అన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడు అకాలమరణం చెందడం దురదృష్టకరం అని వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాగంటి గోపీనాథ్కు నివాళులు అర్పించిన వారిలోనాగన్న యాదవ్ ,గులాం ఖాదరా?న్,స్టార్.రహీమ్, జోహెబ్హుస్సేన్, సునీల్వాల్మీకి , చిట్యాలరాము, ఏ.కె.పాషా,అలీం,సాదిక్ ఉన్నారు.

# మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని పరామర్శించిన రావుల



**వనపర్తి,జూన్ 8 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న వనపర్తి మాజీ శాసనసభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి గోపీనాథ్కు కుమారుడికి అండగా ఉంటామని,కుమారుడిని ఓదారుస్తూ అన్నారు.

# సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు లో పాల్గొన్న క్రిడాకారులకు సర్టిఫికెట్ల అందచేత.



**మెదక్ జిల్లా-జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గత నెల రోజులుగా మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు ఈరోజు ముగించడం జరిగింది, ఈ సందర్బంగా క్యాంపు లో పాల్గొన్న క్రిడాకారులకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన అతితులు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉండలంటే క్రీడలు ఉపయోగపడతయని అదే విధంగా శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండలంటే క్రిడలు చాలా దోహదం చేస్తాయని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు శివశంకర్ రావు, అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి, మధుసూదన్, సలీమ్, కొండా శ్రీనివాస్,అర్జున్, కోచ్ అరవింద్, ఫిజికల్ ట్రైనర్ మోహన్, రాజు, ఇతరులు పాల్గొన్నారు

# ఘనంగా దేవదాస్ జన్మదిన వేడుకలు



**చిట్యాల జూన్ జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ,నాయకులు బెల్లి సత్తయ్య,బొబ్బలి రాంరెడ్డి,దేశపాక రాజేష్, ఫరీద్,కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లునూర్లో రెవెన్యూ సదస్సు ప్రారంభం

- ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక




**తిమ్మాపూర్, జూన్ 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అల్లునూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, తక్షణ పరిష్కారాలను అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. భూమి సమస్యలు, ఆదాయ పత్రాలు, రేషన్ కార్డులు, పింఛన్‌లతోపాటు ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలపై ఎవరైనా బాధితులు ఉన్నచో, వారు దయచేసి సదస్సు ప్రాంగణానికి వచ్చి తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ సదస్సు ప్రజల కోసం ఏర్పాటు చేయబడిన నేరుగా పరిష్కార వేదికగా నిలుస్తోంది. సంబంధిత శాఖల అధికారులతో కలసి రెవెన్యూ అధికారులు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. స్నేహపూర్వక భేటీగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం,ప్రాంతీయ సమస్యలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మంత్రి లక్ష్మణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ పాలనా ప్రణాళికలపై చర్చించారు.

# అండమాన్ లో 26 ఏళ్ల ప్రస్థానం

-స్థిరాస్థి రంగంలో రారాజు ...
-ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థి గుండా రమేష్ ...
-నేడు 60వ పుట్టినరోజు ...

**హైదరాబాద్, జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఎక్కడో స్థిరపడి గత 27 సంవత్సరాలుగా ఊరు గాని ఊరు అండమాన్ దీవుల్లో స్థిరపడి సూర్యాపేటకు ఎనలేని పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఘనత మన ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక వివరాల్లోకి వెళితే సూర్యాపేట కళాశాల పూర్వ విద్యార్థి గుండా రమేష్ అనుకోని సంఘటనతో తను డైరెక్టర్ గా పనిచేస్తున్న స్థిరాస్తి కంపెనీ సూచన మేరకు వృత్తిరీత్యా 1998లో అండమాన్ దీవులకు వెళ్లాల్సి వచ్చింది. ఆరు నెలల కోసం అక్కడే ఉండాల్సి రావడంతో అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 27 సంవత్సరాలు అక్కడే స్థిరపడి రియల్ ఎస్టేట్ రంగంలో మంచి పేరు పేరు ప్రఖ్యాతులు సంపాదించి నీతికి నిజాయితీగా స్థిరాస్థి రంగంలో దూసుకుపోతున్నారు. తనకు జన్మనిచ్చిన తండ్రి గుండా రాములు పేరిట జి ఆర్ రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను అండమాన్ రాజధాని పోర్ట్ బ్లేర్ లోనీ జంగ్లీ ఘాట్లో లో కార్యాలయాన్ని ఏర్పాటుచేసి ఇప్పటికే 10 వెంచర్లు



విజయవంతంగా పూర్తి చేసి నాణ్యమైన వ్యాపారం తో వందలాది కస్టమర్ల అభిమానాన్ని చూరగొన్నారు. మధ్యలో ఎన్నో సముద్రపు అలల మధ్య ఉండే అండమాన్ లో తుఫాన్ తాకిడికి గుండా శ్రీనివాస్ నివాసం ఉండే సమీపానికి సముద్రపు అలలు వచ్చి వేలాదిమంది మృతిచెందినప్పటికీ, గుండా రమేష్ భయపడకుండా ధైర్యంగా ఉపద్రవాలు వచ్చినప్పటికీ వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డారు. అంతేకాకుండా కోవిడ్ పీరియడ్ లోను యావత్ ప్రపంచం స్తంభించి రాకపోకలు బంద్ అయినప్పుడు కూడా 45 రోజులపాటు అండమాన్ రాజధాని పోర్టు బ్లేర్ లోని తన కార్యాలయములో నే నివాసము అంటూ కోవిడ్ ను కూడా ధైర్యంగా ఎదుర్కొన్నారు. వ్యాపార రీత్యా ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబం పట్ల శ్రద్ధ వహిస్తూ, అటు తను పుట్టిన ఊరు సూర్యాపేట కు వస్తూ, హైదరాబాద్ - విజయవాడ తదితర ప్రాంతాలలో కూడా నిరంతర పర్యటనలు కొనసాగించడం అంటే ఆషామాషీ కాదు. అంత బిజీ షెడ్యూల్ లోను హైదరాబాదులో ఏ శుభకార్యం జరిగిన వచ్చి సమయం ఇవ్వటం గూండా రమేష్ కే చెల్లుతుంది. హైదరాబాద్ సూర్యాపేట ప్రాంతాలలో ఉన్నటువంటి ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సన్నిహితంగా ఉంటూ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ యోగక్షేమములను తెలుసుకుంటూ అండమాన్ లో ఉన్నప్పటికీ హైదరాబాదులోనే ఉన్నట్టుగా అందరికీ అందుబాటులో ఉంటున్నారు. ఏది ఏమైనా పటికి ఈరోజు సోమవారం 09.06.2025 రోజున గుండా రమేష్ 60వ వసంతంలోకి రావడం ఆనందదాయకం. ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థులందరూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

-జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇంద్రమ్మ ఇండ్లలో మంజూరు చేయాలి
-సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి



**వనపర్తి,జూన్ 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి మాట్లాడుతూ పెద్దమందడి మండలం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంద్రమ్మ ఇందులో మంజూరు చేయించి ఇంట్లో నిర్మాణం చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి గోపాల్ విజ్ఞప్తి చేశారు. పెద్దమందడి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనానికి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని ఆయనఅన్నారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత చదువుతోపాటు ఉచిత వైద్యం సదుపాయం కల్పించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఆరోగ్య భద్రత కల్పించాలని,జర్నలిస్టులకు ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# యువత స్వశక్తితో రాణించాలి

- కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగారం మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో ప్రముఖ గృహ ఇంటీరియల్ డిజైన్ సంస్థ 'ఏజే ఇంటీరియర్స్' కార్యాలయాలన్ని మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత స్వయం కృషితో ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. తమ కాళ్లపై నిలబడి, మరో పది మందికి ఉపాధి




కల్పించాలనే ఆలోచనతో చక్కటి డిజైనర్ వృత్తిని ఎంచుకున్న డి. ఆంజనేయులు, వారి సోదరుడు డి. కృష్ణ ను అభినందించారు. యువతకు ఆదర్శంగా నిలిచినందుకు వారిని ప్రశంసించారు. ఉన్నత విద్య పూర్తి చేసుకున్న యువత వివిధ వృత్తి రంగాలలో నైపుణ్యం సాధించి, తమ కాళ్ల మీద నిలబడే శక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బి.జి. శ్రీనివాస్ గౌడ్, బి.జె.పి. నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, వోల్లాల శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బి. సురేందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రభాకర్ వెడ్స్ మనీషా గార్ల వివాహా కార్యక్రమానికి హాజరైన ఆత్మీయ బంధు మిత్రులు



**జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 08 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదివారం గద్వాల మండలం కాకులవరం గ్రామంలో చిన్న బీసన్న కుమారుడు ప్రభాకర్ వెడ్స్ మనిషా గార్ల వివాహ కార్యక్రమానికి మల్దకల్ ప్రభాకర్, బిజ్వారం ఎస్.తిరుమలేష్, ధరూరు డి.దరిసెల్లి, డి.వీరేష్ లు కలిసి హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత. ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్





**ఇంఫాల్ -జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ తెగకు చెందిన వాలంటీర్ గ్రూప్ అరంబాయ్ టెంగోల్ నాయకుడు కానన్ సింగ్‌ను పోలీసులు ఇంఫాల్‌లో శనివారం అరెస్టు చేశారు. దీంతో మెయితీ తెగకు చెందిన యువత పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనకు దిగారు. షాపులను ధ్వంసం చేయడంతోపాటు రోడ్లపై టైర్లను కాల్చివేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కానన్ సింగ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఇంఫాల్‌లోని క్వాకైథల్ ప్రాంతంలో తుపాకీ చప్పుళ్లు వినిపించాయని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.కాగా, తాజా ఉద్రిక్తల నేపథ్యంలో శనివారం రాత్రి 11.45 గంటల నుంచి ఐదు లోయ జిల్లాల్లో ఇంటర్నేట్, మొబైల్ డేటా సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ఆంక్షలు ఐదు రోజులపాటు అమల్లో ఉంటాయని పేర్కొంది. శాంతిభద్రతల దృష్ట్యా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కాక్చింగ్ జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను సస్పెండ్ చేసినట్లు తెలిపింది.

## రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడి



**మాస్కో -జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఈ దాడి కారణంగా రెండు కీలక విమానాశ్రయాలను మూసివేసినట్లు రష్యా అధికారులు తెలిపారు. భద్రత కోసం వ్నుకోవో మరియు డొమోడెడోవో విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలను నిలిపివేసినట్లు రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున 4.00 గంటల సమయంలో మాస్కో వైపు దూసుకువస్తున్న తొమ్మిది ఉక్రేనియన్ డ్రోన్‌లను రష్యా వైమానిక రక్ష విభాగాలు ధ్వంసం చేయాని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు.
ఉక్రెయిన్ డ్రోన్ దాడితో తులా ప్రాంతంలోని అజోట్ కెమికల్ ప్లాంట్‌లో స్వల్పకాలిక మంటలు చెలరేగాయని, ఇద్దరు సిబ్బంది గాయపడ్డారని అన్నారు. కలుగ ప్రాంతంలో ఏడు డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రాంతీయ గవర్నర్ తెలిపారు. ఈ రెండు ప్రాంతాలు మాస్కోకు దక్షిణంగా, రాజధానికి సరిహద్దుగా ఉన్నాయి.

## 270 ఏళ్ల తర్వాత పద్మనాభస్వామి ఆలయంలో అరుదైన మహా కుంభాభిషేకం



**తిరువనంతపురం -జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లకేరళ రాజధాని తిరువనంతపురంలోని ప్రసిద్ధ పద్మనాభస్వామి ఆలయంలో 270 సంవత్సరాల తర్వాత అరుదైన మహా కుంభాభిషేకం నిర్వహించారు. పురాతన ఆలయంలో చాలా కాలంగా కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు ఇటీవల పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రత్యేకమైన పవిత్రోత్సవం జరిగింది. గర్భగుడి పైన ఉన్న మూడు గోపురాలు, విశ్వక్‌సేన విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించడం, తిరువంబడి కృష్ణ ఆలయంలో 'అష్టబంధ కలశం' ఏర్పాటు వంటి పూజా కార్యక్రమాలను ఆలయ పూజారులు నిర్వహించారు. ట్రావెన్‌కోర్ రాజకుటుంబం ప్రస్తుత అధిపతి మూలం తిరునాల్ రామ వర్మ, ఆ రాజకుటుంబ సభ్యుల సమక్షంలో ఈ క్రతువులు జరిగాయి.కాగా, పునరుద్ధరించిన ఆలయంలో ఆధ్యాత్మిక శక్తి బలోపేతం, ఆలయం పవిత్రతను తిరిగి పొందడం మహా కుంభాభిషేకం ప్రధాన ఉద్దేశమని ఆలయ అధికారులు తెలిపారు. మహా కుంభాభిషేకానికి వారం ముందు నుంచి ఆచార్య వరణం, ప్రసాద శుద్ధి, ధార, కలశం వంటి ఇతర ఆచారాలు నిర్వహించినట్లు చెప్పారు. మరోవైపు కేరళ గవర్నర్ విశ్వనాథ్ రాజేంద్ర అర్లేకర్ పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించి ఈ అరుదైన ఆచారాన్ని వీక్షించారు. 270 ఏళ్ల తర్వాత నిర్వహించిన అరుదైన మహా కుంభాభిషేకాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నాలుగు ప్రవేశ ద్వారాల వద్ద భారీ స్క్రీన్లపై పూజా క్రతువులను ప్రదర్శించారు.

# పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు ఏవీ..?

(మొదటి తరువాయి)
కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ అవి ఎక్కడా అమ లు కావడం లేదు. తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

**- టైర్లలో గాలి**
పెట్రోల్‌బంకుల్లో వినియోగదారుల వాహనాల టైర్లకు గాలిని ఉచితంగా నింపాలి. ప్రతీబంకులో గాలి నింపే యంత్రం విధిగా ఉండాలి. వాహనదారులు టైర్లలో గాలి నింపమని కోరితే కొన్ని బంకుల్లో నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. యంత్రం పని చేయడం లేదని, సిబ్బంది లేరని తప్పించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని బంకుల్లోకి లారీలు, ట్రక్కుల వంటి భారీ వాహనాలు వస్తుంటాయి. వాటికి సైతం గాలి నింపేందుకు నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. చాలాచోట్ల యంత్రాలు కనిపించకుండా ఏర్పాటు చేసి వాడకుండా వదిలేస్తున్నారు. కొన్ని బంకుల్లో టైర్లకు గాలి నింపేందుకు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ.5, కార్లు, ఇతర భారీ వాహనాలకు రూ.10 అడిగి మరీ తీసుకుంటున్నారు. గాలి యంత్రాలను బంకు నిర్వాహకులు సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినవి కావు. చమురు సంస్థలే ఏర్పాటు చేస్తాయి. అలాగే ట్యూబ్‌లెస్ టైర్లలో నైట్రోజన్ నింపాలి. ఈ సౌకర్యం కొన్ని బంకుల్లో కల్పించడం లేదు.

**- సౌచాలయాలేవి?**
ప్రతీ బంకులో మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలి. చాలామంది బంకుల నిర్వాహకులు మూత్రశాలల బోర్డు లు పెట్టారు కానీ.. వాటి నిర్వహణ మరిచారు. వాటిని ఉపయోగించుకుండా నిరుపయోగంగా ఉంచడానికి అనేక కుంటి సాకులు చెబుతున్నారు. చాలాబంకుల్లో ఇతరులకు అనుమతించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో అసలే రానివ్వడం లేదు.

**- తాగునీరు ఉండదు**
పెట్రోల్ బంకుల వద్ద తాగునీటి వసతి కూడా ఉండాలి. కానీ చాలా బంకుల్లో ఈ సౌకర్యం కల్పించడం లేదు. తాగునీటి సదుపాయం కల్పించడానికి పంపు నిర్వాహకుడు ఆర్వోయంత్రం, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాలి. కానీ నిర్వాహకులు ఇదేం పట్టించుకోవడం లేదు. ఎండలో ప్రయాణిస్తూ ఇంధనం నింపుకునేందుకు బంకులకు వచ్చేవారు దాహార్తి తీర్చుకోవడానికి సహజంగానే తాగునీటి కోసం చూస్తారు. కానీ ఆ సౌకర్యం లేకపోవడంతో బయటనే వాటర్ బాటిళ్లు కొనుగోలు చేసి దప్పిక తీర్చుకోవలసి వస్తోంది.

**- ఫిర్యాదుల పెట్టె ఏదీ?**
ప్రతీ బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. ఇందులో వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. పలు పెట్రోల్ బంకుల్లో కల్తీపెట్రోల్ అమ్ముతున్నారన్న ఫిర్యాదులు తరుచూ వినపడుతున్నాయి. వాహనదారుడికి అనుమానం కలిగినా, లేదా నిజంగానే కల్తీ పెట్రోల్ పోసినా, తక్కువ పోసినా, ఫిల్లింగ్ మిషన్లు సాంకేతిక లోపం వల్ల సరిగా పని చేయకపోయినా ఫిర్యాదు నమోదు చేయడానికి ఈ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలి. అలాంటి దాఖలాలేవి కనిపించడం లేదు.

**- నీడ కరువు**
గ్రామీణ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో కొన్నిటికి పైకప్పులు కూడా పూర్తిగా లేవు. ఇంధనం నింపుకోవడానికి వచ్చే వాహనదారులు ఎండలో, వానలో ఉండాల్సి వస్తోంది. ప్రతీ పెట్రోల్ బంకులో ఫిల్లింగ్ యంత్రాలతో సహా ఆవరణ పూర్తిగా నిండి ఉండే పైకప్పు ఉండాలి. కొన్ని చోట్ల ఫిల్లింగ్ యంత్రాల వరకే పైకప్పు ఉండడంతో వాహనదారులు ఇంధనం నింపుకోవడానికి తమ వంతు వచ్చే వరకు ఎండలో నిలబడాల్సి వస్తోంది.


**- సిబ్బంది దురుసుతనం**
పెట్రోల్ బంకుల్లో పని చేసే కొందరు సిబ్బంది వినియోగదారుల పట్ల తరుచూ దరుసుగా ప్రవరిస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. బంకుల్లో పెట్రోల్, లేదా డీజిల్ పోయించుకునే క్రమంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంధనం త క్కువ పోయడం పరిపాటిగా మారింది. ఇదేమిటని ప్రశ్నించి న వాహనదారుల పట్ల దురుసుగా ప్రవరిస్తున్నారు. అంతగా అయితే మరో లీటరు పోయించుకుని చూడు అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

**- తనిఖీలేవి?**
పెట్రోల్‌బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడం లేదు. పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు తనిఖీ చేసి లేకుంటే జరిమానా విధించవచ్చు. లేదా బంకులను మూసివేయవచ్చు. కానీ ఇప్పటి వరకు ఇలా జరిగిన దాఖలా ఒక్కటి కూడా లేదు.

**- వాహనదారుల సొమ్ముతోనే..**
పెట్రోల్‌బంకుల్లో కనీస సౌకర్యాలను కల్పించడానికి వాటి నిర్వాహకులు సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నది ఏమీ లేదు. అది వినియోగదారుల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదే. లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌కు వినియోగదారుడు పెట్రోల్ బంకుల వారికి 4నుంచి 6 పైసలు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ కోసం చెల్లిస్తున్నాడు. టాయిలెట్ నిర్వహణ వ్యయం కింద అన్ని పెట్రోల్ బంకులు వినియోగదారురుల నుంచి ఈ విధంగా వసూలు చేస్తున్నాయి. సగటున ఒక పెట్రోల్ బంకులో రోజుకు 10వేల లీటర్ల చమురు అమ్మితే టాయిలెట్స్ నిర్వహణ వ్యయం కింద ఆ బంకుకు వచ్చే ఆదాయం రోజుకు రూ. 600 అంటే నెలకు రూ.18వేలు అన్నమాట. ఈ డబ్బుతో టాయిలెట్, మంచినీరు ఇతర సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకులదే. చాలా మంది ప్రయాణంలో ఉన్నవారు టాయిలెట్ అత్యవసరం అయినప్పుడు పబ్లిక్ టాయిలెట్స్ కోసమో, నిర్మానుష్య ప్రదేశాల కోసమో వెతుకుతారు. కానీ పెట్రోల్ బంకుకు వెళ్లరు. అత్యవసర సమయాల్లో దర్జాగా బంక్‌ల్లోని టాయిలెట్లకు వెళ్లవచ్చు. అది వినియోగదారుల హక్కు.

### టైర్లలో ఉచితంగా గాలినింపడం లేదు

**- గీత మాధురి ( ఉప్పల్ )**



పెట్రోల్ బంకుల్లోని గాలి యంత్రాల ద్వారా వాహనాల టైర్లలో ఉచితంగా గాలి నింపడం లేదు. ఆదివారం ఉదయం మేడిపల్లి సమీపంలోని ఒక పెట్రోల్ బంకులో పెట్రోల్ పోసుకున్న తర్వాత టైర్లలో గాలి నింపమని బంకులోని సిబ్బందిని అడిగాను. గాలి నింపే ఉద్యోగే రాలేదని, నింపడం వీలుకాదని చెప్పారు.

### అడగడం మన హక్కు

**- ఆడేపు శ్రీధర్**



ప్రతీ లీటరుపై వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుముతో బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి చాలా మందికి తెలియదు. బంకుల వద్ద వినియోగదారులకు కొన్ని సౌకర్యాలు కచ్చితంగా కల్పించాల్సి ఉంటుంది. ఆ సౌకర్యాల గురించి అడిగే హక్కు వినియోగదారులకు ఉంది.

# తమిళంలో మాట్లాడలేకపోయానంటూ క్షమాపణలు చెప్పిన అమిత్ షా..!

**న్యూఢిల్లీ, -జూన్ 8(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించబోతున్నారని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. మధురైలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏఐఏడీఎంకే కలిసి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని జోష్యం చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో సైతం ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. తమిళనాడు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని.. బీజేపీ కార్యకర్తలు పార్టీని గెలిపించేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని షా పేర్కొన్నారు. అమిత్ షా డీఎంకేను ఓడించలేరని ఎంకే స్టాలిన్ అంటున్నారని.. ఆయన చెప్పింది నిజమేనని.. ఆయనను తాను ఓడించలేనని.. తమిళ ప్రజలు ఓడిస్తారన్నారు. ఈ సందర్భంగా రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలపై కేంద్ర హెూంమంత్రి సమీక్షించారు. రాష్ట్ర నాయకులతో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.మిళనాడు ప్రజలు డీఎంకే ప్రభుత్వ అవినీతితో విసిగిపోయారని.. బీజేపీ కార్యకర్తలు ప్రతి



వీధి, పరిసరాలు, ఇంటింటికి చేరుకుని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తారని ఎక్స్‌పోస్ట్‌లో పేర్కొన్నారు. గత పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు రూ.6.80లక్షల కోట్లు ఇచ్చిందని షా పేర్కొన్నారు. అయినా రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందని స్టాలిన్ అడుగుతున్నారన్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారో లేదో చెప్పాలని స్టాలిన్‌ను డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణానికి సమానమైన డబ్బుతో తమిళనాడులోని ప్రతి పాఠశాలలో కనీసం రెండు తరగతి గదులు నిర్మించి ఉండవచ్చన్నారు. ఇదిలా ఉండగా.. అమిత్ షా అంతకు ముందు మీనాక్షి అమ్మవారి ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి షా మాట్లాడుతూ.. తమిళంలో మాట్లాడలేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. భారతదేశంలోని గొప్ప భాషల్లో ఒకటైన తమిళంలో తాను మాట్లాడలేనని.. అందుకు పార్టీ కార్యకర్తలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు